# 6

## సంఘము :

# దాని ఆరంభం అప్పుడు, యిప్పుడు

### మొదటి సంఘము ఎలా అభివృద్ధి చెందింది (క్రీ.శ. 30)

1. ఏ మూడు ప్రాథమిక వాస్తవాలు ప్రకటించబడ్డాయి (అపొ. 2:23, 24, 36)?
2. ఈ ప్రకటనవలన ఎలా అనేకులు మార్పు చెందుతారు (అపొ. 2:37)?
3. సంగతి ఎరుగగోరినవారు ఏమని చెప్పబడ్డారు (అపొ. 2:38)?
4. బాప్తిస్మం పొందినదెవరు? వారు దేనికి చేర్చబడ్డారు (అపొ. 2:41, 47)?
5. అలా విధేయులైనవారు అప్పుడేమైయున్నారు (అపొ. 2:47; 8:1)?
6. ఆది సంఘంలో యించుమించు మూడువేల మంది ఎలా సభ్యులయ్యారు?

### సమరయలో సంఘం ఎలా ఆరంభమయ్యింది (క్రీ.శ. 36)

1. చెదరిపోయిన యెరూషలేము సంఘ సభ్యులు ఏమి చేశారు (అపొ. 8:4)?
2. సమరయ పట్టణానికి వెళ్లిందెవరు? అతడు ప్రకటించిందేమి (అపొ. 8:5)?
3. ఆ ప్రకటనను విశ్వసించినప్పుడు, ఏమి చేయబడింది (అపొ. 8:12)?
4. విధేయులైన ఆ స్త్రీ, పురుషులు ఏమని పిలువబడ్డారు (అపొ. 9:31)?
   ఇంతకు సమరయలో సంఘం ఎలా ఆరంభమయ్యింది?

### ఫిలిప్పీ సంఘం ఎలా ఆరంభమయ్యింది? (క్రీ.శ. 50)

1. లూదియాయు, ఆమె యింటివారును ఎలా మార్చబడ్డారు (అపొ. 16:13)?
2. పౌలు వారికి ఏమి ప్రకటించాడు (ఎఫెసీ. 1:13; 1 పేతురు 1:25)?
3. ఈ స్త్రీల గుంపు విధేయతను గూర్చి ఏమి (అపొ. 16:15)?
4. తరువాత, చెరసాల నాయకునికిని, అతని యింటివారికిని పౌలు ప్రకటించిందేమి (అపొ. 16:32)?
5. వెంటనే చెరసాల నాయకుడును, అతని యింటివారును ఏమి చేశారు (అపొ. 16:33, 34)?
   - ఎ. తరువాత ఈ యింటివారలను పౌలు ఎలా సంబోధించాడు (ఫిలిప్పీ. 1:1; 4:15)?
   - బి. అప్పుడు, యింతకు ఫిలిప్పీ సంఘం ఎలా ఆరంభమయ్యింది?

### కొరింథు సంఘం ఎలా ఆరంభమయ్యింది (క్రీ.శ. 50–52)

1. **పౌలు కొరింథులో తన పని ఎలా ఆరంభించాడు (అపొ. 18:4, 5)?**
2. **ఆ కొరింథీయులకు అతడు ఏమి ప్రకటించాడు (1 కొరింథీ. 15:1-4)?**
3. **ఆ జనుల విధేయత ఎలా వ్యక్తపరచబడింది (అపొ. 18:8)?**
4. **మార్పు పొందినవారిని పౌలు తరువాత ఏమని సంబోధించాడు (1 కొరింథీ. 1:1, 2; 2 కొరింథీ. 1:1, 2)?**

   అప్పుడు, కొరింథులోని సంఘం ఎలా ఆరంభమయ్యింది?

**ఇప్పుడు క్రొత్త నిబంధన సంఘాలు ఎలా ఆరంభమౌతాయి**

1. **అపొస్తలుల కాలంలో - ప్రకటింపబడిన సువార్తను విని, దానియందు విశ్వసించి, పాపముల విషయమై మారుమనస్సు పొంది, ముంచడం పుచ్చుకొన్నవారు సంఘ సభ్యులుగా చేయబడినట్టయితే, నేడు అదే ఉపదేశానికి విధేయత క్రొత్త నిబంధన సంఘాలను రూపించదా?**
2. **ఆ పని యొక్క నియామకం క్రింద అపొస్తలులు ఏమి చేయ నాజ్ఞాపించబడ్డారు (మత్తయి 28:19, 20; మార్కు 16:15, 16; లూకా 24:46-49)?**
   - ఎ. ఈ పని యొక్క నియామకం క్రింద, అపొస్తలులు ఏమి చేయాలి (మత్తయి 28:19, 20)?
   - బి. బాప్తిస్మం పొందినవారు ఎల్లప్పుడు దేనికి చేర్చబడ్డారు (అపొ. 2:41, 47)?
   - సి. గనుక, అదే పని యొక్క నియామకం క్రింద నేడు సువార్త ప్రకటన జరుగుతూ ఉండగా, దాని షరతులకు నమ్మకంగా లోబడిన జనులు దేనికి చేర్చబడతారు (అపొ. 2:41, 47)?

**ఆ సూత్రము ఉదహరించబడింది**

1. **నోవహు ఓడ యొక్క వర్ణననిమ్ము (ఆది. 6:14-16).**

   నోవహు ఓడ యొక్క నకలును ఒక శిల్పి ఎలా తిరిగి ఉత్పత్తి చేస్తాడు?
2. **చదివిన పాఠంనుండి, అపొస్తలుల కాలంలో సంఘాలు ఎలా ఆరంభించ బడ్డాయి?**
   - ఎ. సువార్తికులు, ఉపదేశకులందరును యిప్పుడు యింకా ఏమి చేయాలి (2 తిమోతి 1:13; 2:2)?
   - బి. అదే పద్ధతి నేడు ఉపయోగించబడినట్టయితే, అది దేన్ని ఉత్పత్తి చేస్తుంది?
3. **ప్రకృతిలోను, కృపయందును దేవుని క్రమము ఏమైయుంది (ఆది. 1:11; గలతీ. 6:7, 8)?**